
WE'RE HIRING REPORTERS
స్టార్ త్రినేత్రం దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను
ఆసక్తి గలవారు 9700950084 నెంబర్‌కు మీ రెజ్యూమ్ పంపగలరు.
వెబ్ సైట్: http://www.startrinethram.com


# స్టార్ త్రినేత్రం

http://www.startrinethram.com
RNI NO: TELTEL12350
అనుక్షణం అక్షరసత్యం
తెలుగు దినపత్రిక


హైదరాబాద్ | సంపుటి : 01 | సంచిక : 136 | ఎడిటర్. డీ.శివకృష్ణ | గురువారం17-04-2025 | పేజీలు : 4 | వెల : 5

## భాగ్యనగరాన
# బెట్టింగ్ భూతాలు



- చక్రం తిప్పుతున్న హైదరాబాద్‌కుచెందిన వ్యాపారవేత్త
- మ్యాచ్‌ఫిక్సింగ్ కోసం ముమ్మరప్రయత్నాలు
- క్రీడాకారులతో చెట్టపట్టాలు డబ్బు,విలువైన కానుకలు ఎర
- క్రిక్ బజ్ నివేదికలో వెలుగులోకి సంచలనాలు
- ఫ్రాంచైజీలనుఅప్రమత్తం చేసిన బిసిసిఐ

**హైదరాబాద్:** సాఫీగా సాగిపోతున్న ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్) సీజన్ 2025కి మ్యాచ్ ఫిక్సింగ్ భయం పట్టుకుంది. హైదరాబాద్‌కు చెందిన ఓ వ్యాపారవేత్త మ్యాచ్ ఫిక్సింగ్ కోసం ప్రయత్నాలు చేస్తున్నాడని..ఐపిఎల్ ఫ్రాంచైజీ ఓనర్లు, ఆటగాళ్లు, కోచ్‌లు అప్రమత్తంగా ఉండాలని భారత క్రికెట్ బోర్డు సూచించింది. ఈ మేరకు పది ఫ్రాంచైజీలకు బిసిసిఐ హెచ్చరికలు కూడా జారీ చేసినట్టు ప్రముఖ క్రికెట్ వెబ్‌సైట్ క్రిక్‌బజ్ పేర్కొంది. క్రిక్‌బజ్ నివేదిక ప్రకారం ఆ వ్యాపారవేత్తకు బుకీలతో సంబంధాలు ఉన్నట్టు బిసిసిఐ అవినీతి నిరోధక భద్రతా విభాగం (ఎసిఎస్‌యు) గుర్తించినట్టు సమాచారం. తెలుగు రాష్ట్రాల్లో ఈ వ్యాపారవేత్తకు ప్రముఖ సెలబ్రిటీగా పేరుంది. సినీ, క్రీడా ప్రముఖులతో చెట్టపట్టాలు వేసుకుని తిరగడం ఆయనకు అలవాటు. సచిన్ టెండూల్కర్ వంటి క్రికెట్ దిగ్గజంతో సైతం ఆయనకు మంచి స్నేహం ఉంది. హైదరాబాద్ వేదికగా జరిగే అంతర్జాతీయ మ్యాచుల్లో కూడా నానా హంగామా చేస్తుంటాడు.అంతేగాక అంతర్జాతీయ క్రీడల్లో పతకాలు సాధించే క్రీడాకారులకు విలువైన బహుమతులు గిఫ్ట్‌గా ఇస్తుంటాడు. సైనా నెహ్వాల్, సానియా మీర్జా, పివి. సింధు, నిఖత్ జరీన్‌తో సహా పలువురు స్టార్ క్రీడాకారులకు విలువైన బహుమతులు ఇచ్చాడు. డబ్బే కాకుండా విలువైన

మిగతా 2లో



# హిందూ బోర్డుల్లో ముస్లింలు ఉన్నారా?

- వందల ఏళ్ల నాటి మసీదులకు సంబంధించిన దస్తావేజులు ఉంటాయా?
- 1940వ దశకం నుంచి అమలులో ఉన్న వక్ఫ్
- బై యూజర్ క్లాజ్‌ను తొలగించే అధికారం మీకు ఉన్నదా?
- కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీసిన సుప్రీంకోర్టు



**న్యూఢిల్లీ :** వక్ఫ్ సవరణ చట్టాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్ల విచారణను సుప్రీంకోర్టు చేపట్టింది. కొత్త చట్టంలోని పలు కీలక నిబంధనల పై అత్యున్నత న్యాయస్థానం కేంద్ర ప్రభుత్వానికి పలు ప్రశ్నలు సంధించింది.సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్‌లో ముస్లిమేతరులను సభ్యులుగా నియమించే నిబంధనను ప్రస్తావిస్తూ, హిందూ ఎండోమెంట్ బోర్డులలో ము స్లిం సభ్యులు ఉండేందుకు అనుమతి ఇస్తారా అని ప్రభుత్వాన్ని సుప్రీం ప్రశ్నించింది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా ఆధ్వర్యంలో జస్టిస్ సంజయ్ కుమార్, జస్టిస్ కెవి విశ్వనాథన్ లతో కూడిన ధర్మాసనం కొత్త వక్ఫ్ చట్టాన్ని సవాల్ చేస్తూ దేశవ్యాప్తంగా దాఖలైన 73 పిటిషన్లను విచారిస్తోంది.ఈ సందర్భంగా వక్ఫ్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా హింసాత్మక నిరసనలు జరగడం ఆందోళన కల్గిస్తోందని చీఫ్ జస్టిస్ సంజీవ్ ఖన్నా వ్యాఖ్యానించారు. వక్ఫ్ సవరణ చట్టాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్ల విషయంలో మొదట రెండు అంశాలపై స్పష్టత రావాలని చీఫ్ జస్టిస్ ఖన్నా అన్నారు. మొదటిది సుప్రీంకోర్టు పిటిషన్లను హైకోర్టు కు పంపుతుందా లేదా అన్నది, ఆలాగే చట్టంలో ముఖ్యంగా పిటిషనర్లు ఏ అంశాలపై వాదించాలను కుంటున్నారన్నది తేలాలన్నారు. పిటిషనర్లలో ఒకరి తరుపున హాజరైన సీనియర్ అడ్వొకేట్ కపిల్ సిబల్ మాట్లాడుతూ కొత్త

మిగతా 2లో

## సుప్రీంకోర్టు ఆదేశాలను పాటిస్తాం:మంత్రి శ్రీధర్



కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై ఐఏఎస్ అధికారిణి స్మితా సబర్వాల్ చేసిన పోస్టుపై చట్టప్రకారం తాము ముందుకు వెళతామని తెలంగాణ ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఫొటోను షేర్ చేసినందుకు పోలీసులు ఆమెకు నోటీసులు జారీ చేయడంపై ఆయన స్పందించారు. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో సుప్రీంకోర్టు ఆదేశాలను తప్పకుండా పాటిస్తామని మంత్రి తెలిపారు. కంచ గచ్చిబౌలి భూములు ప్రభుత్వానివేనని సుప్రీంకోర్టు కూడా స్పష్టం చేసిందని గుర్తు చేశారు. నకిలీ వీడియోలు, ఫొటోలు అన్ని వ్యవస్థలను ప్రభావితం చేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ భూముల

మిగతా 2లో

# కొందరు జైలుకు వెళ్లాల్సి వస్తుంది

- ప్రభుత్వం చేపట్టిన చర్యలను సమర్థించుకోవడానికి ప్రయత్నించడం కంటే పునరుద్ధరణ ప్రణాళికను చేస్తే ప్రయోజనం
- కేంద్ర సాధికార కమిటీ దాఖలు చేసిన నివేదికకు ప్రతిస్పందనగా కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయడానికి నాలుగు వారాల సమయం



**హైదరాబాద్ :** తెలంగాణలో వివాదాస్పదంగా మారిన కంచ గచ్చిబౌలి భూములపై రాష్ట్ర ప్రభుత్వానికి మరోసారి నిరాశ ఎదురైంది. కేంద్ర సాధికార కమిటీ దాఖలు చేసిన నివేదికకు ప్రతిస్పందనగా కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వానికి నాలుగు వారాల సమయం ఇచ్చింది. అవి ప్రభుత్వ భూములు అని, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి ఏ సంబంధం లేదని తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టులో ఇదివరకే కౌంటర్ దాఖలు చేసింది.కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై బుధవారం మరో సారి విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు స్టేటస్ కో కొనసాగించాలని తీర్పు ఇచ్చింది. ఈ పిటిషన్‌పై తదుపరి విచారణ మే 15వ తేదీకి వాయిదా వేసింది. కంచ గచ్చిబౌలి భూములపై విచారణ సందర్భంగా జడ్జి జస్టిస్ బిఆర్ గవాయ్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన చర్యలను సమర్థించుకోవడానికి ప్రయ త్నించడం కంటే పునరుద్ధరణ ప్రణాళికను చేస్తే ప్రయోజనం చేకూరుతుందని ధర్మాసనం నొక్కి చెప్పింది. సరైన, ఆమోదయోగ్యమైన ప్రణాళికను సమర్పించడంలో

మిగతా 2లో

## సిద్ధాంతాల పోరులో కాంగ్రెస్‌దే పైచేయి కాగలదు



- ఆరెస్సెస్ బిజెపిని పార్టీ ఓడించగలదు
- కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ
- గుజరాత్‌లో పార్టీ పునరుజ్జీవానికి నాంది

మోదసా (గుజరాత్) : గుజరాత్‌లో కాంగ్రెస్ శ్రేణులు 'నైతిక స్థైర్యం కోల్పోయినట్లుగా' కనిపిస్తోందని లోక్‌సభలోని ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ బుధవారం అంగీకరించారు. తమ పార్టీ మాత్రమే ఆర్‌ఎస్‌ఎస్‌బిజెపి ద్వయాన్ని ఓడించగలదని ఆయన స్పష్టం చేశారు. కాషాయ ప్రత్యర్థులతో పోరును సైద్ధాంతిక పోటీగా ఆయన అభివర్ణించారు. గుజరాత్‌లో రాహుల్ పర్యటించడం ఒక వారంలో ఇది రెండవ సారి. రాష్ట్రంలో పార్టీ పునరుజ్జీవానికి రాహుల్ ఒక వ్యూహాన్ని ప్రతిపాదించారు. క్రియాశీలకంగా లేని, లేదా 'బిజెపి కోసం పని చేస్తున్న' పార్టీ నాయకులను తొలగిస్తామని ఆయన వాగ్దానం చేశారు. ఒకప్పుడు శక్తిమంతమైన రాజకీయ శక్తిగా కాంగ్రెస్ ఉన్న రాష్ట్రం గుజరాత్ ప్రతిపక్షానికి అత్యంత ముఖ్యమైన రాష్ట్రం అని ఆయన పేర్కొన్నారు.ఆర్‌ఎస్‌ఎస్‌ను, సుమారు 30 సంవత్సరాలుగా గుజరాత్‌లో అధికారంలో ఉన్న బిజెపిని చిత్తు చేయాలన్న దృఢసంకల్పాన్ని రాహుల్ వ్యక్తం చేశారు. గుజరాత్‌లో సంస్థ పునరుజ్జీవానికి వృద్ధ పార్టీ పథకంలో భాగంగా జిల్లా శాఖలను పటిష్ఠం చేసే పైలట్ ప్రాజెక్టును ప్రారంభించిన తరువాత రాహుల్ ఆరావళి జిల్లా మోదసా పట్టణంలో బూత్ స్థాయి కాంగ్రెస్ కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. గుజరాత్‌లో 2027 ద్వితీయార్ధంలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఒక ఎఐసిసి పరిశీలకుడు, నలుగురు రాష్ట్ర పరిశీలకులతో కూడిన ఐదుగురు సభ్యుల కమిటీ ఆరావళి జిల్లాతో ఆరంభించి గుజరాత్‌లో పార్టీ 41 జిల్లా శాఖలు (ఎనిమిది నగరాలతో సహా)

మిగతా 2లో

# బంగారం..లకారం

- రూ.లక్షకు చేరువలో బంగారం ధర 10గ్రాములకు రూ.98వేలు దాటిన పసిడి
- ఒక్కరోజే రూ.1650 పెరిగిన రేటు
- రూ.99,400లకు చేరుకున్న కిలో వెండి ధర



2

# పనికి మాలిన హార్వర్డ్

- చదువులు తక్కువ చావు తెలివితేట లెక్కువ
- లెఫ్ట్ మేయర్ల నిధులతో తప్పుడు దారి
- ప్రముఖ వర్సిటీపై ట్రంప్ ఫైర్



**వాషింగ్టన్ :** హార్వర్డ్ వర్సిటీ పేరు గొప్ప ఊరు దిబ్బ బాపతు అని అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యానించారు. హార్వార్డ్ ఓ జోక్ అని, అది చదవుకునే వేదిక కాదని తెలిపారు. ఇటీవలే అమెరికాలో ట్రంప్ అధికార యంత్రాంగం హార్వర్డ్ విద్యాసంస్థకు దాదాపుగా 2.3 బిలియన్ డాలర్ల గ్రాంటును నిలిపివేసింది. ఇకపై ఈ సంస్థ కార్యకలాపాలను కుదించాల్సి ఉందని కూడా ఉత్తర్వులు వెలువరించారు. దీనితో ఈ ప్రముఖ సంస్థ మనుగడ ప్రశ్నార్థకం

మిగతా 2లో

# భాగ్యనగరాన బెట్టింగ్ భూతాలు

వస్తువులు ఎరగా వేసి వార్తల్లో నిలుస్తుంటాడు. తాజాగా ఆ వ్యాపారవేత్త చాలా మంది క్రికెటర్లు, కోచ్‌లతో స్నేహం చేయడానికి ప్రయత్నిస్తున్నట్టు క్రిక్‌బజ్ తన నివేదికలో వివరించింది. ఈ నేపథ్యంలో ఆటగాళ్లు, ఫ్రాంచైజీలు, కోచ్‌లు అలర్ట్‌గా ఉండాలని బిసిసిఐ సూచించింది. ఆ వ్యక్తి ఎవరినైనా సంప్రదిస్తే తమకు సమాచారం అందించాలని బోర్డు కోరింది. బిసిసిఐ హెచ్చరిక నేపథ్యంలో ఒక్కసారిగా ఐపిఎల్ టోర్నమెంట్‌కు ఫిక్సింగ్ భూతం భయం పెట్టుకుంది. చాలా ఏళ్లుగా ఎలాంటి అడ్డంకులు లేకుండా పొట్టి క్రికెట్ సాఫీగా సాగిపోతోంది. కానీ ఓ వ్యాపారవేత్త ఫిక్సింగ్ కోసం ప్రయత్నాలు చేస్తున్నట్టు వార్తలు రావడం సంచలనంగా మారింది. బిసిసిఐ హెచ్చరికల నేపథ్యంలో ఆయా ఫ్రాంచైజీలు కూడా అప్రమత్తమయ్యాయి.ఆటగాళ్లు, కోచ్‌లు అలర్ట్‌గా ఉండాలని, అపరచిత వ్యక్తులతో స్నేహానికి దూరంగా ఉండాలని, మ్యాచ్‌లు ముగిసిన తర్వాత హొటల్ గదులకే పరిమితం కావాలని ఆయా ఫ్రాంచైజీలు యాజమాన్యాలు ఆటగాళ్లకు హుకూం జారీ చేసినట్టు సమాచారం. పది జట్లు పాల్గొంటున్న ఐపిఎల్ సీజన్ 2025 ఆసక్తికరంగా సాగుతోంది. ఏమాత్రం అంచనాలు లేకుండా బరిలోకి దిగిన గుజరాత్, ఢిల్లీ, పంజాబ్, లక్నో వంటి జట్లు అద్భుత ఆటతో పాయింట్ల పట్టికలో ముందు వరుసలో కొనసాగుతున్నాయి.

# హిందూ బోర్డుల్లో ముస్లింలు ఉన్నారా?

చట్టంలోని అనేక అంశాలు మతపరమైన వ్యవహారాలకు సంబంధించి స్వేచ్ఛను హామీ ఇచ్చే రాజ్యాంగంలోని ఆర్టికల్ 26ను ఉల్లంఘిస్తున్నాయని పేర్కొన్నారు. కొత్త చట్టం అమలులో తలెత్తే వివాదాలను పరిష్కరించే అధికారాలను కలెక్టర్లకు ఇచ్చిన అంశాన్ని ప్రస్తావించారు. కలెక్టర్ ప్రభుత్వంలో భాగంగా పనిచేస్తారని, ఆయనకు జడ్జి పాత్ర పోషించే అధికారాలు ఇవ్వడం రాజ్యాంగ విరుద్ధమని వాదించారు.చట్టంలో %-% వక్ఫ్ బై యూజర్ %-% అంటే వినియోగదారుని ద్వారా వక్ఫ్ అన్న నిబంధనను ప్రస్తావించారు. అధికార పత్రాలు లేకుండా మతపరమైన ఆస్తిని వక్ఫ్‌గా పరిగణించే నిబంధన ఇది. కొత్త చట్టం దీనికి ఓ మినహాయింపు కల్పించిందని. ఇది వివాదంలో ఉన్న లేదా ప్రభుత్వ భూమి, ఆస్తులకు వర్తించదని కపిల్ సిబల్ పేర్కొన్నారు. వినియోగదారుని ద్వారా వక్ఫ్ అన్నది ఇస్లాంలో అంతర్భాగం అని సిబల్ అన్నారు. వక్ఫ్ 3 వేల ఏళ్లక్రితం ఏర్పడిందని, దానికి దస్తావేజులు, రిజిస్ట్రేషన్ పత్రాలు ఉండవని న్యాయవాది సిబల్ పేర్కొన్నారు. మరో పిటిషనర్ తరుపున హాజరైన సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వి మాట్లాడుతూ దేశంలో 8 లక్షల వక్ఫ్ ఆస్తులలో నాలుగు లక్షల ఆస్తులు వక్ఫ్ బై యూజర్ కు చెందినవేనని అన్నారు. తాము మొత్తం చట్టంపై కాకుండా %-% వక్ఫ్ బై యూజర్ %-% తోపాటు కొన్ని నిబంధనలపై స్టే కోరుతున్నామని అభిషేక్ సింఘ్వి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా చీఫ్ జస్టిస్ జోక్యం చేసుకుని ఢిల్లీ హైకోర్టు కూడా వక్ఫ్ భూమిలో నిర్మించినదని అంటున్నారని, వక్ఫ్ బై యూజర్ %-% నిబంధన తప్పు అని చెప్పడం లేదని అయితే , ఈ విషయంలో కొంత ఆందోళన ,గందరగోళం ఉందన్నారు.
కేంద్రప్రభుత్వం తరుపున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా తన వాదన వినిపిస్తూ, పార్లమెంటులో విస్తృత చర్చల తర్వాత ఈ చట్టం ఆమోదం పొందిందని, రెండు సభల సంయుక్త పార్లమెంటరీ కమిటీ విస్తృతంగా చర్చించి దీనిని రూపొందించిందని, ఉభయసభలు ఆమోదించాయని పేర్కొన్నారు. కొత్త చట్టంలోని - వినియోగదారుల ద్వారా వక్ఫ్ %-% నిబంధనపై దృష్టి పెట్టాలని ప్రధాన న్యాయమూర్తి సొలిసిటర్ జనరల్ మెహతాను కోరారు. కోర్టు తీర్పు ద్వారా వక్ఫ్ బై యూజర్ నిబంధన సమర్థిస్తే, అది చెల్లదని మీరు వాదించగలరా అని నిలదీశారు. 13,14,15 శతాబ్దాల కాలంలో నిర్మించిన మసీదులకు సంబంధించి పత్రాలు సమర్పించడం అసాధ్యం కాదా అని సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ పేర్కొన్నారు. ప్రభుత్వం వక్ఫ్ బై యూజర్ నిబంధనను డీ నోటిఫై చేయబోతున్నట్లయితే , సమస్య తప్పదని సుప్రీం ధర్మాసనం అభిప్రాయపడింది. వక్ఫ్ పేరున కొంత దుర్వినియోగం జరిగినా, నిజమైన వక్ఫ్ కూడా ఉందని ధర్మాసనం పేర్కొంది. కొత్త చట్టంలోని సానుకూల అంశాలను హైలైట్ చేయాలని ప్రధాన న్యాయమూర్తి సూచించారు. కేసు విచారణను రేపటికి వాయిదా వేశారు.
న్యూఢిల్లీ :వక్ఫ్ సవరణ చట్టం పై దాఖలైన పిటిషన్ల విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు ధర్మాసనం చట్టం కొన్ని భాగాలపై మధ్యంతర స్టే ఇచ్చే విషయాన్ని పరిశీలిస్తోంది. అయితే చట్టంపై కేంద్రం, రాష్ట్రాలకు తమ వాదన పూర్తిగా వినిపించేందుకు మరో 2,3 రోజుల వ్యవధి ఇవ్వాలని చివరి నిముషంలో స్టే ఆలోచనను న్యాయమూర్తులు మానుకున్నారు. ధర్మాసనం చట్టంలోని మూడు కీలక అంశాలను లేవనెత్తింది. మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయాలనే అభిప్రాయాన్ని న్యాయమూర్తులు సూచించారు. చీఫ్ జస్టిస్ సంజీవ్ ఖన్నా ఆధ్వర్యంలోని ముగ్గురు న్యాయమూర్తుల ధర్మాసనం కేసు విచారణను రేపటికి వాయిదా వేసింది.

# కొందరు జైలుకు వెళ్లాల్సి వస్తుంది

విఫలమైతే కొంతమంది అధికారులు తాత్కాలికంగా జైలు శిక్ష అనుభవించాల్సి వస్తుందని హెచ్చరిస్తూ కోర్టు తన వైఖరిని స్పష్టం చేసింది. బుల్డోజర్లను రంగంలోకి దింపి సుమారు 100 ఎకరాల భూమిలో చెట్లను తొలగించడం ముఖ్యమైన ఆందోళన అని ధర్మాసనం స్పష్టం చేసింది.1996లో సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం చెట్టు కొట్టేసే ముందు పర్మిషన్ తీసుకున్నారా? లేదా? అని బిఆర్ గవాయ్ ప్రశ్నించారు. అనుమ తులు తీసుకున్నాకే ఆ భూముల్లో జామాయిల్ చెట్లు, కంప, పొదలను తొలగింపు చేపట్టినట్లు రాష్ట్ర ప్రభుత్వం తరపు లాయర్ అభిషేక్ మను సింఘ్వీ కోర్టుకు వెల్లడించారు. రాష్ట్రంలో వాల్టా చట్టం అమల్లో ఉందని, ప్రభుత్వం దాని ప్రకారం చర్యలు తీసుకుందని అమికస్ క్యూరీ చెప్పారు. ఒకవేళ పర్మిషన్ లేకుండా చెట్లు తొలగించినట్లు అయితే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సహా కొందరు అధికారులు జైలుకు వెళ్లాల్సి వస్తుందని గవాయ్ హెచ్చరించారు.
సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు విరుద్ధంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని ఘాటు వ్యాఖ్యలు చేశారు. కంచ గచ్చిబౌలి భూములను రూ.10 వేల కోట్లకు మార్టిగేజ్ చేశారని కేంద్ర సాధికార కమిటీ నివేదికలో చెప్పినట్లు అమికస్ క్యూరీ సుప్రీం ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. అయితే ఆ భూములను ప్రభుత్వం అమ్ముతుందా? మార్టిగేజ్ చేస్తున్నారా? అనేది తమకు అనవసరమని ధర్మాసనం చెప్పింది. ఆ వందల ఎకరాలలో చెట్లు కొట్టివేయడానికి ముందు పర్మిషన్ తీసుకున్నారా? లేదా? అనేది అసలు విషయమని బిఆర్ గవాయ్ పేర్కొన్నారు.ఇరు పక్షాల వాదనలు విన్న ధర్మాసనం ఆ భూములపై స్టేటస్ కో కొనసాగించాలని ఆదేశించింది. మే 15 కు తదుపరి విచారణ వాయిదా వేస్తూ ఆ భూములలో ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపట్టరాదని స్పష్టం చేసింది. 400 ఎకరాలు భూములకు సంబంధించిన పిటిషన్లపై సుప్రీంకోర్టు ఇటీ వల విచారణ చేపట్టింది. పిటిషనర్ల తరపు వాదనలు విన్న సుప్రీం ధర్మాసనం అవి అటవీ భూములా? అందులో జంతువులు ఉన్నాయా? అనే ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. కౌంటర్ దాఖలు చేయాలని తెలంగాణ ప్రభుత్వాన్ని ఆదేశించిన కోర్టు తదుపరి ఆదేశాలు వచ్చేవరకు ఆ 400 ఎక రాల ఎలాంటి చర్యలు చేపట్టవద్దని ఆదేశించింది.

# పనికి మాలిన హార్వర్డ్

అయింది. హార్వర్డ్ ఎప్పుడూ జాతి విద్వేషకర ధోరణులకు పాల్పడుతూ వస్తోంది.సంకుచిత భావాల వారితో వర్సిటీని నింపుతున్నదని, ఫలితం కూడా ఈ విధంగానే ఉంటోందని చెప్పారు. హార్వర్డ్‌కు ఇంతవరకూ ఉన్న పన్నుల మినహాయింపు సౌకర్యాన్ని ఎత్తివేయడం జరుగుతుందని కూడా ట్రంప్ హెచ్చరించారు. కొన్ని నగరాల మేయర్ల నుంచి ఈ సంస్థకు అడ్డగోలుగా నిధులు అందుతున్నాయి. వీటి దుర్వినియోగం జరుగుతోందని విమర్శించారు. న్యూయార్క్, చికాగోల డెమోక్రాట్ మేయర్లు వామపక్ష భావజాలంతో వ్యవహరిస్తున్నారని, వీరి ధోరణి ప్రమాదకరంగా మారిందని విమర్శించారు. హార్వర్డ్ ఇటీవలి కాలంలో అగ్రశ్రేణి వర్సిటీల జాబితాలో ఎక్కడా కన్పించడం లేదని, వెనుకబడుతోందని, పైగా విద్వేషకర భావజాలానికి వేదిక అవుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విద్యాసంస్థ వ్యవహారం ఇప్పుడు ఓ జోక్‌గా మారింది. అందరికి షాకు ఇస్తోందని విమర్శించారు. తమ విద్యాసంస్థపై ట్రంప్ చేసిన ఆరోపణలను దీని సారధి అలన్ గర్బర్ తోసిపుచ్చారు. ఇవి బెదిరింపులని, వీటిని తాము పట్టించుకునేది లేదని స్పష్టం చేశారు. వర్సిటీ బోధనా సిబ్బందికి, పౌరులకు ఓ లేఖ రాశారు. ఈ విద్యాసంస్థ స్వేచ్ఛ స్వాతంత్ర్యాలను ఎవరూ కాదనడానికి వీల్లేదని తెలిపారు. వైట్‌హౌస్ వర్గాల అధికారిక అతిక్రమణ చెల్లనేరదని హెచ్చరించారు.

# ఇడిపై కాంగ్రెస్ భగ్గు

/హైదరాబాద్: సిబిఐ, ఈ డీలను కేంద్ర ప్రభుత్వం తమ జేబు సంస్థల్లా వాడుకుంటోందని, కేవలం ప్రతిపక్షాల పై అక్రమ కేసులు పెట్టేందుకే ఈడీని బిజెపి ఉపయోగించుకుంటుందని పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మండిపడ్డారు. నేషనల్ హెరాల్డ్ కేసులో ఏఐసిసి నేతలు రా హుల్ గాంధీ, సోనియా గాంధీ పేర్లను ఈ డీ చార్జీషీట్ లో చేర్చింది. దీనిపై కాంగ్రెస్ నేతలు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చే స్తున్నారు. ఏఐసిసి పిలుపు మేరకు టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ నేతలు నిరసనలు చేపట్టారు. ఈ సందర్భంగా చేపట్టిన ర్యాలీ లో కాంగ్రెస్ నేతలు పెద్దఎత్తున పాల్గొన్నా రు. ఈ ర్యాలీలో పార్టీ నేతలకు మద్దతుగా, బిజెపి నేతలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈసందర్భంగా హైదరాబాద్‌లో మహేష్‌గౌడ్ మీడియాతో మాట్లాడు తూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంపై ఆగ్ర హం వ్యక్తం చేశారు. కేంద్రంలో బిజెపి ప్ర భు త్వం ఏర్పడి పదేళ్లు అవుతుందని, అప్పటి నుంచి దాదాపు 95 శాతం ఈడీ కేసులన్నీ ప్రతిపక్షాలపైనే పెడుతున్నారని ఆయన వ్యాఖ్యానించారు. 2014 నుంచి నమోదైన ప్రతి 100 కేసుల్లో 95 కేసులు ప్రతిపక్షాలపైనే ఉంటున్నాయని,ప్రతిపక్షాల పేర్లు లేకుండా ఈడీ చార్జీ షీట్లు దాఖలు చేయడం లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.హుస్నాబాద్ నియోజకవర్గంలో బిసి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో వేలాదిమంది కాంగ్రెస్ కార్యకర్తలు నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సోనియా, రాహుల్‌గాంధీలపై ఈడీ కక్షసాధింపు చర్యలకు పాల్పడుతోందని ఆయన ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ నిరసన కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపిలు, ఎమ్మెల్సీలతో పాటు నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.
నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా గాంధీ, రాహుల్ గాంధీలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) చార్జిషీట్ దాఖలు చేయడం పట్ల నిరసన సూచకంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బుధవారం




దేశవ్యాప్తంగా ప్రదర్శనలు నిర్వహించారు. ఈ కేసుకు 'బోగస్ కథనం' ఆధారమని కాంగ్రెస్ ఆరోపించింది. అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ (ఎజెఎల్) డబ్బు గాని, ఆస్తి గాని గాంధీల నియంత్రణలోని యంగ్ ఇండియన్‌కు బదలీ కాలేదని పార్టీ స్పష్టం చేసింది. 'ప్రభుత్వ ప్రాయోజిత నేరానికి' వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా రాష్ట్ర రాజధానులు, జిల్లా కేంద్రాల్లో ఇడి కార్యాలయాలు, కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల ముందు కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు నిరసన ప్రదర్శన నిర్వహించారు.వారిలో అనేక మందిని పోలీసులు నిర్బంధంలోకి తీసుకున్నారు. సచిన్ పైలట్, ఇమ్రాన్ ప్రతాప్‌గఢి, గుర్దీప్ సప్పల్ వంటి సీనియర్ నేతలు ఢిల్లీలో ఏఐసిసి కార్యాలయంలో నిరసనలో పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి (సంస్థ) కెసి వేణుగోపాల్ 'ఎక్స్'లో నిరసనల చిత్రాలను పంచుకుంటూ, 'మోడీ భయపడినప్పుడు ఆయన ఇడిని ముందుకు తెస్తారు%ఉ% ఖర్గేజీ, రాహుల్‌జీ నాయకత్వంలో వృద్ధి చెందుతున్న, పునరుజ్జీవం పొందిన కాంగ్రెస్ పట్ల బిజెపి భయమే ఇటువంటి చర్యలకు పురికొల్పుతున్నది తప్ప వేరేమీ కాదు. మా నేతలకు దన్నుగా ఉంటాం. ముమ్మందు రెట్టించిన ఉత్సాహంతో అన్ని బెదరింపు యత్నాలను అడ్డుకుంటాం' అని పేర్కొన్నారు.

## సుప్రీంకోర్టు ఆదేశాలను పాటిస్తాం:మంత్రి శ్రీధర్ బాబు

విషయం కోర్టు పరిధిలో ఉన్నందున దీనిపై ఏమీ మాట్లాడలేమని పేర్కొన్నారు. నెమళ్లు జనావాసాల్లోకి రావడం సహజమేనని అన్నారు. తెలంగాణ రాష్ట్ర బీజేపీ నేతలు ఇచ్చిన తప్పుడు సమాచారంతోనే కంచ గచ్చిబౌలి భూములపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాట్లాడారని మంత్రి శ్రీధర్ బాబు ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిర్వీర్యం చేయాలని కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. తమది కూలగొడితే కూలిపోయే ప్రభుత్వం కాదని స్పష్టం చేశారు. బీజేపీ, బీఆర్ఎస్ కలిసి కుట్ర పన్నుతున్నట్లుగా భావిస్తున్నామని ఆయన అనుమానం వ్యక్తం చేశారు.

## బంగారం..లకారం

న్యూఢిల్లీ: బంగారం ధరలు కొత్త ఆల్‌టైమ్ గరిష్ట స్థాయికి చేరుకున్నాయి. బుధవారం పది గ్రాముల పసిడి ధర రూ.98,000 మార్క్‌ను దాటింది. దేశ రాజధాని ఢిల్లీలో 10 గ్రాముల బంగారం ధర రూ.1,650 పెరిగి రూ.98,100 కి చేరుకుంది. మొత్తానికి పసిడి ధర లక్షకు చేరువ అవుతోంది. అమెరికా, చైనా దేశాల మధ్య వాణిజ్య యు ద్ధం పెరుగుతుండడంతో ప్రపంచ వ్యాప్తం గా బంగారం సురక్షితమై పెట్టుబడిగా భా వించి ఇన్వెస్ట్ చేస్తున్నారు. ఆల్ ఇండియా సరఫా అసోసియేషన్ ప్రకారం, మంగళవారం నాడు 99.9 శాతం స్వచ్ఛత 10 గ్రా ముల బంగారం ధర రూ.96,450 కి చేరుకుంది. అయితే ఈ నెల 11న ఒక్క రోజే పసిడి ధర దాదాపు రూ.6,250 పెరిగింది. బుధవారం పది గ్రాముల పసిడి ధర మరుసటి రోజు రూ.1,650 పెరిగి రూ. 97,650కి చేరుకుంది. ఎంసిఎక్స్ మార్కెట్ల లో జూన్ డెలివరీకి గోల్డ్ ఫ్యూచర్ రూ. 1,984 (2.12 శాతం) పెరిగి రూ. 95,435కి చేరుకుంది. ఎల్‌కెపి సెక్యూరిటీస్ కమోడిటీ అండ్ కరెన్సీ విపి అనలిస్ట్ జతీన్ త్రివేది మాట్లాడుతూ, మరోసారి బం గారం ధర గణనీయమైన వృద్ధిని సాధించిం ది.సురక్షితమైన పెట్టుబడిగా భావించడంతో కామెక్స్ గోల్డ్ 3,300 డాలర్లను దాటిందని అన్నారు. మరోవైపు కిలో వెండి ధర రూ.1900 పెరిగి రూ.99,400 కి చేరుకుంది. మంగళవారం నాడు కిలో వెం డి ధర రూ.97,500 గా ఉంది. జనవరి 1 నుంచి చూస్తే బంగారం దాదాపు రూ. 18,710 (23.56 శాతం) పెరిగింది. జనవరిలో ఈ బంగారం పది గ్రాముల ధర రూ.79,390 గా ఉంది. అదే సమయంలో వెండి ధర కూడా రూ.10,558 పెరిగి కిలో కు రూ.86,017 నుంచి రూ.99,000కి చేరుకుంది. ఈ సంవత్సరం చివరి నాటికి బంగారం ధర రూ.1.10 లక్షలకు చేరుకోవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. అ మెరికా, చైనా మధ్య పెరుగుతున్న వాణి జ్య యుద్ధం, మాంద్యం భయాల కారణంగా ఈ సంవత్సరం బంగారం ఔన్సుకు 3,700 డాలర్లకు చేరుకోవచ్చు. విదేశీ పెట్టుబడి బ్యాంకు గోల్డ్‌న్ శాచ్స్ ఈ అంచనాను విడుదల చేసింది. అంతర్జాతీయ ధరల ప్రకారం లెక్కిస్తే, భారతదేశంలో 10 గ్రా. బంగారం ధర రూ.1.10 లక్షల వరకు పెరగవచ్చు.

## సిద్ధాంతాల పోరులో కాంగ్రెస్‌దే పైచేయి కాగలదు

ఒక్కొక్కదానికి కొత్త అధ్యక్షులను నియమించే ప్రక్రియను పర్యవేక్షిస్తుంది. మరిన్ని అధికారాలు దత్తం చేయడం, జిల్లా శాఖలకు నిధులు సమకూర్చడం, సీనియర్ నేతల పని తీరును మదింపు వేయడం, అట్టడుగు క్రియాశీలక కార్యకర్తలను ప్రమోట్ చేయడం, చురుకుగా లేని, లేక 'బిజెపి కోసం పని చేస్తున్న' నాయకులను తొలగించడం వంటి పలు వాగ్దానాలను రాహుల్ తన ప్రసంగంలో కార్యకర్తలకు చేశారు. 'ఇది సిద్ధాంతాల మధ్య సమరం. సిద్ధాంతాలు ఉన్న పార్టీలు రెండే ఉన్నాయి.ఒకటి బిజెపి, రెండవది కాంగ్రెస్. కాంగ్రెస్ మాత్రమే బిజెపి, ఆర్ఎస్ఎస్‌లను ఓడించగలదు. గుజరాత్ పార్టీకి ఎంతో ముఖ్యమైన రాష్ట్రం. ఎందుకంటే బిజెపి పరాజయానికి మార్గం గుజరాత్ మీదుగానే సాగుతుంది' అని ఆయన చెప్పారు. 'ఒక విధంగా గుజరాత్ నుంచి వచ్చిన పార్టీ మహోన్నత నేతలు మహాత్మా గాంధీ, సర్దార్ పటేల్ కారణంగానే రాష్ట్రంలో కాంగ్రెస్ ఉనికిలోకి వచ్చింది' అని రాహుల్ సభికులతో చెప్పారు. సుమారు మూడు దశాబ్దాలుగా గుజరాత్‌లో కాంగ్రెస్ అధికారంలో లేనందున రాష్ట్రంలో పార్టీ శ్రేణులు 'నైతిక స్థైర్యం కోల్పోయారు' అని అంగీకరించిన రాహుల్ కాషాయ పార్టీని ఓడించడం కష్టం ఏమీ కాదని స్పష్టంచేశారు. 'ఇక్కడ బిజెపిని ఓడించడం కష్టమని మీరు భావిస్తుంటారు.
బిజెపిని ఓడించడం తేలిక అని, మనం కచ్చితంగా ఆ పని చేయగలమని మీతో చెప్పడానికే ఇక్కడిక వచ్చాను. పార్టీ పని తీరులో కొన్ని మార్పులు మనకు అవసరం. నాయకుల మధ్య విధ్వంసకర పోటీ, స్థానిక నాయకత్వాన్ని సంప్రదించకుండానే ఎన్నికల టిక్కెట్ల పంపిణీ వంటి కొన్ని సమస్యలను స్థానిక నాయకులు ప్రధానంగా ప్రస్తావించారు' అని ఆయన తెలిపారు. రేసు గుర్రాలు, పెళ్లి ఊరేగింపు గుర్రాలు, గాయపడిన గుర్రాలు అనే మూడు కేటగరీలుగా కాంగ్రెస్ నాయకులను రాహుల్ వర్గీకరించారు. గుజరాత్‌లో పార్టీ బాగా పని చేయడం లేదని, ఎందుకంటే రేసు గుర్రాలను 'పెళ్లిళ్లలో నాట్యంచేయిస్తున్నారు' అని, 'నాట్యం' కోసం ఉద్దేశించినవాటిని రేసు (ఎన్నికల పోరు)లో పాల్గొనవలసిందని కోరుతున్నారని ఆయన చెప్పారు. 'వారిని వేరు చేయవలసిన సమయం వచ్చింది.మేము రేసు గుర్రాలను (ఎన్నికల్లో) పరుగెత్తేలా, పెళ్లి గుర్రాలను (ఏ పనీ ఇవ్వకుండా) నాట్యం చేసేలా చేస్తాం. జిల్లా శాఖలు అహ్మదాబాద్ నుంచి కాకుండా జిల్లాల నుంచే పని చేయాలి. అందుకే జిల్లా అధ్యక్షులకు మరిన్ని అధికారాలు దత్తం చేసే ప్రక్రియను మేము ప్రారంభించాం' అని రాహుల్ తెలిపారు. ఐదుగురు సభ్యుల కమిటీ ప్రతి జిల్లాలో పార్టీ కార్యకర్తలను కలుసుకుని, జిల్లా అధ్యక్షులు కాగల ఐదు ఆరుగురు అభ్యర్థుల పేర్లను సంక్షిప్త జాబితాలో చేరుస్తారు. ఎంపికైన జిల్లా అధ్యక్షుడు 'పై నుంచి 'ఉత్తర్వులు లేదా ఎటువంటి జోక్యమూ లేకుండా జిల్లా శాఖ నిర్వహణకు నిర్ణయాలు తీసుకుంటారు' అని ఆయన వాగ్దానం చేశారు. 'పార్టీ యంత్రాంగం, పార్టీ అభ్యర్థుల మధ్య అనుసంధానం ఉండాలి. ఎన్నో సార్లు ఎన్నికల్లో గెలిచిన తరువాత ఎంఎల్ఎ తన విజయంలో ముఖ్య పాత్ర పోషించిన సంస్థ గురించి పట్టించుకోవడం లేదు. ఇప్పుడు సంస్థే అభ్యర్థులను ఎంపిక చేస్తుంది.పై నుంచి ఎవ్వరూ అభ్యర్థుల గురించి నిర్ణయం తీసుకోబోరు' అని రాహుల్ చెప్పారు.

## సౌదీ ప్రభుత్వం షాకింగ్ నిర్ణయం

పిల్లలతో సహా హజ్ యాత్ర కు వెళ్ళాలనుకునే వారికి సౌదీ ప్రభుత్వం షాకింగ్ న్యూస్ చెప్పింది. 12 ఏళ్ళలోపు పిల్లలను హాజ్ యాత్రకు అనుమతించేది లేదని స్పష్టం చేసింది. దీంతో ఇప్పటికే రాష్ట్ర హజ్ కమిటీ ద్వారా హజ్ యాత్రకు వెళ్లేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకున్న తల్లిదండ్రులు షాక్‌కు గురయ్యారు. రాష్ట్రం నుండి తల్లిదండ్రులతో కలిసి హజ్ యాత్రకు వెళ్తున్న 12 ఏళ్ల లోపు పిల్లల సంఖ్య 38 ఉంది. ఇప్పటికే వీరు హజ్ యాత్రకు సంబంధించి రుసుము చెల్లించి యాత్రకు సిద్దమయ్యారు. చివరి నిముషంలో సౌదీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో వీరంతా తీవ్ర అసంతృప్తికి గురయ్యారు. 38 మంది పిల్లల యాత్ర రద్దు కావడంత పాటు వారి తల్లిదండ్రులు కూడా తమ యాత్రను రద్దు చేసుకుంటున్నారు.చిన్న పిల్లలను వదిలి హజ్ యాత్రకు వెళ్లడం సాధ్యం కానందున తల్లిదండ్రులు ఇప్పటికే తమ యాత్రను రద్దు చేసుకున్నారు. 10 నుండి 12 ఏళ్ల వయస్సు ఉన్న కొంత మంది పిల్లల తల్లిదండ్రులు తమ బంధువుల వద్ద వారిని వదిలి వెళ్లడానికి ఏర్పాట్లు చేసుకున్నారు. చిన్న పిల్లలు మాత్రం తల్లిదండ్రులను వదిలి ఉండలేని పరిస్తితి ఉన్నందున తల్లిదండ్రులు కూడా తమ యాత్రను రద్దు చేసుకుంటున్నట్ల రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ సయ్యద్ గులాం అఫ్జల్ బియా బాని తెలిపారు. వారు చెల్లించిన డబ్బులను తిరిగి చెల్లిస్తున్నట్లు తెలిపారు. సౌదీ ప్రభుత్వం పిల్లలను హజ్ యాత్రకు అనుమతించక పోవడం ఇదే తొలిసారి అని అధికారులు తెలిపారు. యాత్ర రద్దు చేసుకున్న 12 ఏళ్ళ లోపు పిల్లల వివరాలను రాష్ట్ర హజ్ కమిటి వెల్లడించింది.మరోవైపు హజ్ యాత్రీకులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంపౌ రాష్ట్ర హజ్ కమిటీ దృష్టి సారించింది. హజ్ యాత్ర ప్రారంభంతో పాటు సౌదీలో వారికి కల్పించాల్సిన ఏర్పాట్లు, ఇక్కడి నుండి బయలు దేరి యాత్ర పూర్తి చేసుకొని మళ్ళీ తిరిగి వచ్చే వరకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా అధికారులు పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నారు. అందులో బాగంగా బుధవారం చైర్మన్ సయ్యద్ గులాం అఫ్జల్ బియాబానీ అధ్యక్షతన హజ్ కమిటీ బోర్డు సమావేశం జరిగింది. ఈ సమావేశంలో శాసన సభ్యులు మొహమ్మద్ జాఫర్ హుస్సేన్ మెరాజ్, అజ్మతుల్లా హుస్సేనీ, ముజీబుద్దీన్, లయీఖ్, ఇల్యాస్ అహ్మద్ హమిద్ ఖాస్మి, షర్ఫుద్దీన్, ఖాజా సనా, డా. సయ్యద్ అజర్ అలీ, ఎగ్జిక్యూటివ్ అధికారి సజ్జాద్ అలీ, ఎఈఓ ఇర్ఫాన్ షరీఫ్, పాల్గొన్నారు. రాబోయే హజ్ క్యాంప్ కార్యకలాపాలకు సంబంధించిన సమస్యలు, ఏర్పాట్లు, పనులపై చర్చించారు. హైదరాబాద్ ఎంబార్కేషన్ పాయింట్ నుండి బయలుదేరే హజ్ యాత్రికుల సంక్షేమానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయడంపై ఈ సమావేశంలో సమీక్షించారు.

## సివిల్ వివాదంపై క్రిమినల్ కేసా.. ?

## పోలీసులకు సుప్రీం జరిమానా

న్యూఢిల్లీ : ఆస్తి వివాదానికి సంబంధించిన సివిల్ కేసును క్రిమినల్ కేసుగా మార్చి ఎఫ్ఐఆర్ దాఖలు చేసినందుకు సుప్రీం కోర్టు ఉత్తరప్రదేశ్ పోలీస్ అధికారులకు రూ.50,000 జరిమానా విధించింది. సివిల్ వివాదాలతో ఎఫ్ఐఆర్ నమోదును సవాలు చేస్తూ సుప్రీం కోర్టులో పిటిషన్లు వెల్లువెత్తుతున్నాయని, ఇది నిబంధనల ఉల్లంఘన కిందకు వస్తుందని ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆస్తి వివాదంలో ఎఫ్ఐఆర్ నమోదు చేయడం ఆమోదయోగ్యం కాదని చీఫ్ జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్‌లతో కూడిన ధర్మాసనం స్పష్టం చేసింది. జరిమానాను మాఫీ చేయాలని ప్రభుత్వం తరఫు న్యాయవాది కోరగా అందుకు నిరాకరించింది.గతంలో ఇటువంటి కేసులో సివిల్ విషయాన్ని క్రిమినల్ కేసుగా మార్చడం ఆమోదయోగ్యం కాదని తెలిపినప్పటికీ పోలీసులు తమ పద్ధతి మార్చుకోవట్లేదని మండిపడింది. ఈ కేసులో అఫిడవిట్ దాఖలు చేయాలని రాష్ట్ర పోలీస్ డైరెక్టర్ జనరల్‌ను ఆదేశించింది.

## షేక్ పేట కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ప్రిన్సిపల్ మధుకర్ రావు కి బెస్ట్ ఎడ్యుకేటర్ అవార్డ్



**స్టార్ త్రినేత్రం, హైదరాబాద్:** షేక్ పేట కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ప్రిన్సిపల్ మధుకర్ రావుకి ప్రతిష్టాత్మక బెస్ట్ ఎడ్యుకేటర్ అవార్డ్ దక్కింది. టైమ్ టు గ్రో ఇన్ అసోసియేషన్ విత్ గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో ఈ పురస్కారాన్ని అందించారు. బంజారాహిల్స్ లోని రాడిసన్ హోటల్లో 26వ ఎడ్యుకేషనల్ సమ్మిట్ 2025 కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో షేక్ పేట కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ప్రిన్సిపల్ మధుకర్ రావుకు బెస్ట్ ఎడ్యుకేటర్ అవార్డ్ అందించారు. విద్యార్థుల గొప్ప భవిత కోసం, వారి సమగ్రాభివృద్ధి కోసం ప్రిన్సిపల్ మధుకర్ రావు చేస్తున్న కృషిని కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు ప్రశంసించారు. కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ఛైర్మన్ ఎం.ఎం. షరీఫ్, ప్రెసిడెంట్ జైపాల్ రెడ్డి ప్రిన్సిపల్ మధుకర్ రావుకు తమ అభినందనలు తెలియజేశారు. తమ విద్యాసంస్థలో ప్రిన్సిపల్ గా పనిచేస్తున్న మధుకర్ రావుకు బెస్ట్ ఎడ్యుకేటర్ అవార్డ్ దక్కడం గర్వంగా ఉందని వారు తెలియజేశారు. తమ మేనేజ్ మెంట్ ఇస్తున్న సపోర్ట్ , పేరెంట్స్ సహకారం వల్లే తాను ఈ అవార్డ్ అందుకోగలిగానని ప్రిన్సిపల్ మధుకర్ రావు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## సన్న బియ్యం పథకంతో బీఆర్ఎస్ పార్టీకి నూకలు చెల్లాయి : మధుయాష్కి గౌడ్

**హయత్ నగర్ లో రేషన్ షాపును సందర్శించి సన్న బియ్యం పంపిణీ పరిశీలించిన మధుయాష్కి గౌడ్**



**స్టార్ త్రినేత్రం, హయత్ నగర్:** సన్న బియ్యం పథకంతో బీఆర్ఎస్ పార్టీకి నూకలు చెల్లాయని, అందుకే ఆ పార్టీ నాయకుడు హరీష్ రావు పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నాడని టీపీసీసీ ప్రచార కమిటీ ఛైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ ఆరోపించారు. హయత్ నగర్ పాత గ్రామంలోని రేషన్ షాపును మధుయాష్కీ బుధవారం సాయంత్రం సందర్శించారు. సన్న బియ్యం అందుతున్న తీరును లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. వారంతా కూడా సన్న బియ్యాన్ని ప్రభుత్వం అందిస్తుండడంపై తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మధుయాష్కి గౌడ్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం సన్నబియ్యం అందిస్తుంటే ఓర్వలేక నూకలు వస్తున్నాయంటూ అబద్ధాలు మాట్లాడుతున్నారని విమర్శించారు. టిఆర్ఎస్ పార్టీకి నూకలు చెల్లాయని బీఆర్ఎస్ పార్టీగా పేరు మార్చుకున్నారని, ఇప్పుడు బీఆర్ఎస్ పార్టీకి కూడా నూకలు చెల్లాయని ఎద్దేవా చేశారు.

పేదలకు సన్న బియ్యం అందజేయడం నా కల అని సీఎం రేవంత్ రెడ్డి అందిస్తుంటే ఓర్వలేక ఆరోపణలు చేస్తున్నారని మధుయాష్కి గౌడ్ విమర్శించారు. ఎన్ని వందల కోట్లు అయినా సరే సన్న బియ్యం అందించాలన్నది ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రతిపక్ష పార్టీలో ఉన్నప్పటికీ ప్రభుత్వం మంచి పని చేసినప్పుడు సమర్థించాలని సూచించారు.సన్న బియ్యం పథకంతో నిరుపేదలు ఎంతో సంతోషంగా ఉన్నారు పేదలు సంతోషంగా ఉండాలన్నదే రాహుల్, గాంధీ సోనియా గాంధీ కోరుకుంటున్నారన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ దరిపల్లి రాజశేఖర్ రెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు కళ్లెం సుజాత రెడ్డి, హయత్ నగర్ డివిజన్ అధ్యక్షులు చెన్నగోని రవీందర్ గౌడ్, తదితరులు ఉన్నారు.

## జపాన్ చేరుకున్న తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి బృందం



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని బృందం జపాన్ చేరుకుంది. వారం రోజుల పాటు ఈ బృందం జపాన్‌లో పర్యటించనుంది. జపాన్‌లోని భారత రాయబారి శింబు జార్జ్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఇతర అధికారులకు ఆతిథ్య విందు ఏర్పాటు చేశారు. జపాన్ రాజధాని టోక్యోలోని వందేళ్ల నాటి ఇండియా హౌజ్‌లో జరిగిన ఈ విందులో రేవంత్ రెడ్డితో పాటు పలువురు తమిళనాడు ఎంపీలు పాల్గొన్నారు.రేపు టోక్యోలో సోని గ్రూప్, జపాన్ ఇంటర్నేషనల్ కో-ఆపరేషన్ ఏజెన్సీ, జపాన్ బయో ఇండస్ట్రీ అసోసియేషన్‌తో సహా వివిధ సంస్థలతో ముఖ్యమంత్రి సమావేశం కానున్నారు. గురువారం సాయంత్రం రాష్ట్ర బృందం తొషిబా ఫ్యాక్టరీని సందర్శించనుంది.

# ఆదిభట్లలో సాండ్ బజార్ ని ప్రారంభించిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

**స్టార్ త్రినేత్రం, ఆదిభట్ల:** TGMDC ఆధ్వర్యంలో ఆదిభట్లలో ఏర్పాటుచేసిన సాండ్ బజార్ ను ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఇల్లు కట్టుకునే వారికి సరసమైన ధరలో ఇసుక అందుబాటులో ఉంటుంధని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. రాష్ట్రంలో ఇసుక అక్రమ రవాణాను కట్టడి చేయటానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాండ్ బజార్ కార్యక్రమాన్ని తీసుకొచ్చారని అన్నారు. వినియోగదారులకు వీలుగా వారి అవసరాల మేరకు ఇసుక డోర్ డెలివరిని కూడా చేస్తుందన్నారు. ఎక్కడ అవినీతికి తావులేకుండా పకడ్బందీగా సాండ్ బజార్ కేంద్రాలను నిర్వహిస్తాం అన్నారు. దొడ్డు ఇసుక ప్రతి మెట్రిక్ టన్నుకు1600 రూపాయలు, సన్న ఇసుక 1800 రూపాయలకే అందిస్తున్నట్లు ఎమ్మెల్యే మల్ రెడ్డి తెలిపారు. 24/7 బుకింగ్ సౌకర్యం ఉంటుందని, 365 రోజులు ఇదే ధరకు లభిస్తుందని తెలిపారు.సుమారు 1600 లారీలతో ఎక్కడకి కావలన్న ఇసుక రవాణా జరుగుతుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తుందని, సన్న బియ్యం




పంపిణితో పేదవాడి కడుపు నింపుతున్నామని అన్నారు. పేదవాడి సొంతింటి కల నెరవేర్చబోతున్నామని అన్నారు.త్వరలోనే రేషన్ కార్డుల పంపిణి కార్యక్రమం చేస్తామని తెలిపారు. ఇచ్చిన హామీలు నెరవేర్చటానికి సంవత్సరం ఆలస్యం అయిన విషయం వాస్తవమే అని కానీ కెసిఆర్ ప్రభుత్వం 7 లక్షల కోట్ల అప్పు చేసి రాష్ట్రాన్ని అప్పులపాలు చేయటమే ఈ ఆలస్యానికి కారణమని అన్నారు.కేసిఆర్ చేసిన అప్పులకు మిత్తిలు కడుతు రాష్ట్రాన్ని అభివృద్ధి చెయ్యడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

# సంక్షేమం అభివృద్ధిలో ముందుకెళ్తున్నాం.

**సంక్షేమంఅభివృద్ధిలో ముందుకెళ్తున్నాం.**

**-ఊహించని విధంగా ధనిక, పేద తేడా లేకుండా సన్న బియ్యం**

**-ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**



**స్టార్ త్రినేత్రం, వేములవాడ :**వేములవాడ మండల పరిషత్ కార్యాలయంలో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ఎల్ వో సి చెక్కులను బుధవారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చేతులమీదుగా లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. రాష్ట్రం సంక్షేమంలో, అభివృద్ధిలో ముందుకెళ్తుందన్నారు. ఎవరూ ఊహించని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం పేద, ధనిక ప్రజలని తేడా లేకుండా అందరికీ సన్న బియ్యం అందజేస్తుందన్నారు. పేదలకు సన్న బియ్యం అందిస్తుంటే బిజెపి నాయకులు కేంద్రం ద్వారా ఇస్తున్నామని గొప్పలకు పోతున్నారన్నారు. కేంద్రం ద్వారా సన్న బియ్యం అందిస్తే ఇతర రాష్ట్రాల్లో ఎందుకు సన్నబియ్యం ఇవ్వడం లేదని ఎమ్మెల్యే బిజెపి నాయకులను ప్రశ్నించారు. గొప్పలు చెప్పుకోవడం మాని అభివృద్ధికి





సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్, అర్బన్ మండల అధ్యక్షుడు పిల్లి కనకయ్య, రూరల్ మండల అధ్యక్షుడు వకులాభరణం శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ రోండి రాజు, తహశీల్దార్లు, ఎంపీడీవో, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, గ్రామ శాఖ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# పార్టీ కోసం కష్టపడిన వారిని గుర్తించి ప్రోత్సహిస్తాం

-



**సోనియా గాంధీ, రాహుల్ గాంధీపై ఈడీ కేసు నిరసిస్తూ ధర్నాను విజయవంతం చేద్దాం**

**- ఎల్బీనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో మధుయాష్కీ గౌడ్**

**స్టార్ త్రినేత్రం, హయత్ నగర్:** టీపీసీసీ ప్రచార కమిటీ ఛైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ ఆధ్వర్యంలోఎల్బీనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశాన్ని బుధవారం హయత్ నగర్ టీ- నగర్ కాలనీలో నిర్వహించారు. ఈ సమావేశంలో నియోజకవర్గంలో పార్టీ పటిష్టత కోసం చేయాల్సిన కార్యక్రమాలపై చర్చించడం జరిగింది. డివిజన్ల వారిగా సమీక్షలు నిర్వహించి ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం, పార్టీని బూత్ స్థాయి నుంచి బలోపేతం చేయడం, కాలనీల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించే విషయాలపై నాయకులు, కార్యకర్తలతో చర్చించి వారి సలహాలు, సూచనలు తీసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా మధుయాష్కీ గౌడ్ మాట్లాడుతూ.. పార్టీలో కష్టపడిన కార్యకర్తలను గుర్తించి ప్రోత్సహిస్తామని తెలిపారు. నామినేటెడ్ పదవుల్లోనూ వారికి తగిన ప్రాధాన్యత ఉంటుందని పేర్కొన్నారు. తన కుటుంబ సభ్యులు ఎవరూ రాజకీయాల్లో లేరని, నాయకులు కార్యకర్తలు తన రాజకీయ వారసులని పేర్కొన్నారు. ఎన్నికలు వచ్చినప్పుడే కాకుండా, ఇప్పటినుంచే పార్టీని బూత్ స్థాయి నుంచి బలోపేతం చేయాలని సూచించారు. రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేస్తుందని, ఈ విషయాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఎక్కడెక్కడ అభివృద్ధి పనులు చేపడుతున్నాము అనేది ప్రజలకు వివరించాలని సూచించారు. జిహెచ్ఎంసి ఎన్నికలలోపు పార్టీ పటిష్టం చేసేందుకు కార్యకర్తలు, నాయకులు శ్రమించాలని సూచించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే, వారి అనుచరులు చేస్తున్న అక్రమాలు ఆరోపణలను తిప్పి కొట్టాలని సూచించారు. సోషల్ మీడియాలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు, పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా ప్రచారం చేయడంతో పాటు, వచ్చే విమర్శల పైనా దీటుగా స్పందించాలన్నారు . బీఆర్ఎస్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అక్రమంగా దొంగ ఓట్లు నమోదు చేయించిన తీరు మొన్నటి ఎన్నికల్లో బయటపడిందని, అలాంటి విషయాలపై దృష్టి పెట్టి కార్యకర్తలు పని చేయాలన్నారు. డివిజన్ల వారీగా పర్యటనలు చేసి ప్రజలతో మమేకమవుతూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తామని మధుయాష్కీ పేర్కొన్నారు. నేషనల్ హెరాల్డ్ విషయంలో రాహుల్ గాంధీ ,సోనియా గాంధీ మీద అక్రమంగా కేసులు నమోదు చేసిన తీరుపై గురువారం ఈడీ కార్యాలయం ముందు ధర్నాలో ఎల్బీనగర్ నుంచి పెద్ద ఎత్తున పాల్గొనాలని సూచించారు. అంతే కాకుండా డివిజన్ల వారిగా జై బాబు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాలను విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి , రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్, సీనియర్ నేత ముద్దగొని రామ్మోహన్ గౌడ్, కార్పొరేటర్లు ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి , వెంకటేశ్వర్ రెడ్డి, సుజాత నాయక్, టీపీసీసీ కార్యదర్శి గజ్జి భాస్కర్ యాదవ్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ వజీర్ ప్రకాష్ గౌడ్, మహిళా కాంగ్రెస్ జిల్లా మాజీ అధ్యక్షురాలు కళ్లెం సుజాత రెడ్డి, డివిజన్ అధ్యక్షులు లింగాల కిషోర్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పన్యాల జైపాల్ రెడ్డి, నేలపాటి రామారావు, గణేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# సన్న వడ్లకుఎం ఎస్ పితో పాటు

# 500 బోనస్ ఇస్తున్న ప్రభుత్వం

**దేశంలోనే మొదటిసారి సన్న బియ్యం**

**పంపిణీ చేస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీదే**

**ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**


**పాల్గొన్న టీజీకాబ్ చైర్మెన్ మార్నేని రవీందర్ రావు**

**పాల్గొన్న పాక్స్ చైర్మన్ రాజేష్ కన్నా**

**స్టార్ త్రినేత్రం, వర్ధన్నపేట:** రైతులకు అండగా ఉంటూ, వారికి ఆర్థికంగా తోడ్పాటు అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు తెలిపారు..ఐనవోలు మండల పరిధిలోని నందనం గ్రామంలోని నందనం రైతు సేవా సహకార సంఘం వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తెలంగాణ రాష్ట్ర టెస్కాబ్ చైర్మన్ మార్నెనీ రవీందర్ రావుతో కలిసి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ప్రారంభించారు.తొలుత ఎమ్మెల్యే నాగరాజుకి పుష్పగుచ్ఛం అందజేసి ఘనస్వాగతం పలికారు. అనంతరం నందనం నుంచి కర్షకమిత్ర లోన్లు పొందిన వారికి చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ.. రైతులకు మద్దతు ధర అందించాలనే గొప్ప సంకల్పంతో మహిళా సంఘాలకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. సన్నాలు పండిస్తున్న రైతులను ప్రోత్సహించడానికి క్వింటాకు 500బోనస్ అందిస్తున్నట్లు గుర్తుకు చేశారు. రైతులకు ఉచిత కరెంట్, రుణ మాఫీ, రైతు భరోసా, 500బోనస్ అందిస్తున్న ఏకైక ప్రభుత్వం




తెలంగాణ ప్రభుత్వం అని అన్నారు. అయినప్పటికీ రైతులకు గిట్టుబాటు కావడం లేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ధాన్యం మద్దతు ధర పెంచాలని, కనీసం 3000 వేల రూపాయలు ఉండే విధంగా పెంచాలని డిమాండ్ చేశారు. దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని తెలిపారు. అందుకోసమే రాష్ట్రంలో సన్నాలు పండించే రైతులను ప్రోత్సహిస్తుందని అన్నారు. దీనివల్ల మన రైతుల వద్దనే సన్నాలు కోని మళ్ళీ మనకే సన్న బియ్యం పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. అందువలన రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే పంటను అమ్మాలని సూచించారు.



వాతావరణ పరిస్థితులు ఎప్పుడు ఎలా ఉంటుందో తెలియడం లేదని కావున కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్లను అందుబాటులో ఉంచుకోవాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, వర్ధన్నపేట మార్కెట్ చైర్మన్ నరకుడు వెంకటయ్య, నందనం రైతు సేవా సహకార సంఘం డైరెక్టర్స్, ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల, నాయకులు కార్యకర్తలు వివిధ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మూతపడ్డ ఢిల్లీ విమానాశ్రయం

ప్రయాణికులకు విజ్ఞప్తి. ఇవాల్టి నుంచి ఢిల్లీ ఇందిరాగాంధీ అంతర్జాతీయ ఎయిర్‌పోర్టు టెర్మినల్ 2ను మూసివేశారు. నిర్వహణ పనుల కారణంగా టెర్మినల్ 2 వద్ద కార్యకలాపాలను నిలిపివేస్తారు. విమానాశ్రయంలోని టెర్మినల్ 1, టెర్మినల్ 3 నుండి మాత్రమే నడుస్తాయి. సరికొత్త సౌకర్యాలతో టెర్మినల్ 2 రూపుదిద్దుకోనుంది. దీనిపై ప్రయాణికులను ముందుగా అప్రమత్తం చేశారు. కొత్తగా ఆధునిక సౌకర్యాలతో టెర్మినల్ 2ను పునర్నిర్మించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నారు%దేశరాజధాని ఢిల్లీ ఎయిర్‌పోర్టులో టెర్మినల్ 2 మూతపడింది.. టెర్మినల్ 2%ొ%. ఇతర రెండు టెర్మినల్స్ (టీ1, టీ3) తో పోలిస్తే నాణ్యత ప్రమాణాల్లో వెనుకబడి ఉందని ప్రయాణీకుల నుంచి విమర్శలు వస్తున్న నేపథ్యంలో విమానాశ్రయ అభివృద్ధిపై దృష్టి పెట్టింది జిఎంఆర్ సంస్థ. ప్రస్తుతం టెర్మినల్-2 ఆధునీకరణ, నిర్మాణ పనుల కారణంగా టెర్మినల్ 2 ఆపరేషన్స్ నిలిపివేశారు అధికారులు. మూడున్నర నెలల పాటు జులై 31 వరకు %u%2 టెర్మినల్ మూసి ఉండనుంది. ఈ టెర్మినల్‌ను మరింత అధునాతనంగా మార్చేందుకు విస్తృతమైన పునరుద్ధరణ పనులు చేపట్టాలని విమానాశ్రయాన్ని నిర్మించి, నిర్వహిస్తున్న సంస్థ జీఎంఆర్ గ్రూపు భావించింది. ప్రస్తుతం అభివృద్ధి పనుల్లో సెల్ఫ్ సర్వీస్ బ్యాగేజీ కియోస్క్‌లు, బ్యాగేజీ నిర్వహణ వ్యవస్థలు, సెల్ఫ్-చెక్-ఇన్ సౌకర్యాలు వంటివి ఉన్నాయి. ఈ మార్పుల తర్వాత టెర్మినల్-2ను అంతర్జాతీయ కార్యకలాపాలు నిర్వహించే టెర్మినల్-3 (%u%3)కు కొనసాగింపుగా.. లేదా గతంలో మాదిరి డొమెస్టిక్ సేవల కోసం వినియోగించే అవకాశం ఉంది. ప్రస్తుతం ప్రతిరోజూ %u%2 నుంచి 270 విమానాలు ఆపరేషన్స్ నిర్వహిస్తాయి..ఇప్పుడు ఇవన్నీ %u%1 నుంచి సేవలను కొనసాగించనున్నాయి. %u%1 టెర్మినల్ లో ప్రయాణికుల రద్దీ పెరగకుండా విమాన సర్వీసులకు అంతరాయం కలగకుండా ఏర్పాట్లు చేశారు ఎయిర్‌పోర్ట్ అధికారులు. ఇందిరా గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టుగా ప్రసిద్ధి చెందిన ఢిల్లీ విమానాశ్రయంలో మొత్తం మూడు టెర్మినళ్లు ఉన్నాయి. ఇందులో టెర్మినల్-1, టెర్మినల్-2 నుంచి దేశీయ



విమాన సర్వీసులు నడుస్తుండగా.. టెర్మినల్-3లో డొమెస్టిక్‌తో పాటు ఇంటర్నేషనల్ విమాన సర్వీసులు నడుస్తున్నాయి. ఈ మూడు టెర్మినళ్లలో 2, 3 టెర్మినళ్లు ఒకదానికి ఆనుకుని మరొకటి పక్కపక్కనే ఉన్నాయి. రెండింటికీ ప్రత్యేక ఎయిర్‌పోర్ట్ లైన్ మెట్రో రైల్ సదుపాయం కూడా ఉంది.ఢిల్లీ విమానాశ్రయంలో ప్రపంచంలోని అగ్రశ్రేణి విమానాశ్రయాల్లో ఒకటిగా.. వరుసగా ప్రపంచ ర్యాంకింగ్‌లోనూ అగ్రస్థానంలో కొనసాగుతూ వస్తోంది. అంతర్జాతీయ ప్రమాణాలతో ఆధునిక హంగులతో ఉండే ఈ విమానాశ్రయంలో సేవల్లో నాణ్యత, సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించుకుని ప్రయాణికులకు సులభతరమైన చెక్ ఇన్ సేవలు అందించడం వంటివి ఎన్నో ఇక్కడ లభ్యమవుతాయి. చేతిలో ఎలాంటి ధృవపత్రాలను చూపించాల్సిన అవసరం లేకుండా డిజియాత్ర వంటి టెక్నాలజీతో ప్రయాణికుడి మొబైల్ ఫోన్, ముఖం స్కాన్ చేయడం ద్వారా అతడి గుర్తింపును నిర్ధారించుకుని గేట్లు తెరుచుకునే సదుపాయం కూడా ఇక్కడ ఉంది. అయితే ఇవ్వన్ని %u3,u%1 టెర్మినల్ వద్ద మాత్రమే అందుబాటులో ఉన్నాయిటీ-2 మూసివేతతో, ఈ టెర్మినల్ నుంచి నడిచే 122 ఇండిగో విమానాలు టెర్మినల్ 1 (టీ1) కి మారనున్నాయి. ఈ మధ్యనే టెర్మినల్-1ను విస్తరించడంతో పాటు మరింత ఆధునీకరించిన విషయం తెలిసిందే. తద్వారా టెర్మినల్-1 నిర్వహణ సామర్థ్యం కూడా పెరిగింది. అంటే టెర్మినల్-2 మూసివేత కారణంగా ఇతర రెండు టెర్మినళ్లపై ఎలాంటి అదనపు భారం ఉండదు. కాకపోతే టెర్మినల్-2 ద్వారా ఇన్నాళ్లుగా ప్రయాణం చేస్తున్న ప్రయాణికులకు మెట్రో రైల్ సదుపాయం ఉండదు. టెర్మినల్-1 ను కూడా మెట్రో రైల్‌కు అనుసంధానం చేస్తున్నప్పటికీ.. మిగతా రెండు టెర్మినళ్ల మాదిరిగా నేరుగా ప్రత్యేక ఎయిర్‌పోర్ట్ లైన్‌తో కనెక్టివిటీ లేదు. దీంతో ఈ టెర్మినల్‌కు చేరుకోవాలంటే రోడ్డు మార్గంపైనే ఎక్కువగా ఆధారపడాల్సి వస్తోంది. అయితే టెర్మినల్-1 ఆధునీకరణ తర్వాత ఏటా 40 మిలియన్ల మంది ప్రయాణీకులను నిర్వహించే సామర్థ్యాన్ని కలిగి ఉంది. టీ2 నుంచి టీ1 కి విమానాల మార్పు కారణంగా, ప్రయాణీకులు తమ ఎయిర్‌లైన్స్‌తో ముందుగానే సంప్రదించి, విమాన షెడ్యూల్, టెర్మినల్ సమాచారాన్ని ధృవీకరించుకోవాల్సి ఉంటుంది. లేదంటే చివరి నిమిషంలో ఉరుకులు పరుగులతో తమ విమానాలను మిస్సయ్యే ప్రమాదం ఉంది.ఢిల్లీ విమానాశ్రయాన్ని నిర్వహిస్తున్న జీఎంఆర్ గ్రూప్, బహుళ దశల్లో అభివృద్ధి పనులను చేపడుతోంది. కామన్వెల్త్ గేమ్స్ ముందు టీ-3 నిర్మాణం, 4వ రన్‌వే, భారతదేశంలో మొట్టమొదటి ఎలివేటెడ్ క్రాస్ టాక్సీవే వంటి అనేక ప్రాజెక్టులను పూర్తి చేసింది. తాజాగా టీ-2 పునరుద్ధరణ ద్వారా విమానాశ్రయాన్ని ప్రపంచ స్థాయి హబ్‌గా మార్చే దిశలో ముందడుగు వేస్తోంది.

# ఈ 55 లక్షల వాహనాలకు నో పెట్రోల్, డీజిల్..

## రోడ్డెక్కితే సీజ్.. ఆ ప్రభుత్వం కొత్త రూల్!

ఈ రోజుల్లో ట్రాఫిక్ రూల్స్ ఎప్పటికప్పుడు మారుతున్నాయి. రోడ్డు ప్రమాదాలను తగ్గించడం నుంచి కాలుష్య నివారణ వరకు వాహనాలపై చర్యలు చేపడుతున్నాయి ప్రభుత్వాలు. ఈ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో 55 లక్షల వాహనాల పై ప్రభావం పడనుంది..

మీరు ఢిల్లీలో నివసిస్తుంటే, మీకు 10 సంవత్సరాల పాత వాహనం ఉంటే, మీరు ఈ వార్త తెలుసుకోవడం చాలా ముఖ్యం. కాలుష్యాన్ని నియంత్రించడానికి ఢిల్లీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కొత్త విధానాన్ని అందుబాటులోకి తీసుకువచ్చింది. మీ వాహనం పాతదైతే, పెట్రోల్ పంప్ నుండి పెట్రోల్ వేసుకోలేరని గుర్తించుకోండి. కొత్త నియమాలు, మార్గదర్శకాలు ఏమిటో తెలుసుకుందాం.పాత వాహనాలకు సంబంధించి ఢిల్లీ ప్రభుత్వం ఒక కీలక నిర్ణయం తీసుకుంది. 2024 నుండి ఢిల్లీలో 10 సంవత్సరాల కంటే పాత డీజిల్ వాహనాలు, 15 సంవత్సరాల కంటే పాత పెట్రోల్‌వాహనాల రిజిస్ట్రేషన్ రద్దు చేసినట్లు రవాణా శాఖ మార్గదర్శకాలను జారీ చేసింది. ఈ నిబంధనల పరిధిలోకి వచ్చే వాహనాల సంఖ్య 55 లక్షలకు పైగా ఉంది. అంతేకాకుండా అటువంటి వాహనాలను బహిరంగ ప్రదేశాల్లో పార్కింగ్ చేయడం పూర్తిగా నిషేధించింది.ఇప్పుడు కారు యజమానులు ఆశ్రయించగల కొన్ని ఎంపికలు ఉన్నాయి. బహిరంగ ప్రదేశాల్లో పార్కింగ్ నిషేధం తర్వాత, యజమానులు ప్రైవేట్ పార్కింగ్ స్థలాలను



మాత్రమే ఉపయోగించుకోవచ్చు. మీ వాహనం 10 సంవత్సరాలు (డీజిల్) లేదా 15 సంవత్సరాలు (పెట్రోల్, పూర్తి చేసి ఉంటే, దానిని నుండి బయటకు రావాలంటే ఒక సంవత్సరం లోపు పొందడం తప్పనిసరి.

ఇది కాకుండా, స్క్రాపింగ్ కూడా చివరి ఎంపికగా అందుబాటులో ఉంది. మీరు స్వచ్ఛంద వాహన స్క్రాపింగ్ అప్లికేషన్ ద్వారా మీ వాహనాన్ని స్క్రాప్ చేస్తే కొత్త వాహనం కొనుగోలుపై మీకు మోటారు వాహన పన్ను మినహాయింపు లభిస్తుంది.

పెట్రోల్ వేయించుకోలేరు..

ఢిల్లీలో పాత వాహనాలను నడిపినా లేదా బహిరంగ ప్రదేశాల్లో పార్క్ చేసినా, మీకు రూ.5,000 నుంచి రూ.10,000 వరకు జరిమానా విధించవచ్చు. అలాగే, మీ వాహనాన్ని కూడా జప్తు చేయవచ్చు. ఢిల్లీ ప్రభుత్వం 477 పెట్రోల్ పంపులలో కొత్త వ్యవస్థను ఏర్పాటు చేయబోతోంది. ఈ వ్యవస్థ సహాయంతో వాహనాల వయస్సుకు సంబంధించిన డేటా అందుబాటులో ఉంటుంది. మీ వాహనం నిర్దేశించిన పరిమితి కంటే పాతదైతే, దానికి పెట్రోల్/డీజిల్‌ను వేయించుకోలేరని గుర్తించుకోండి.

# సర్వర్ డౌన్ ఉన్నా చెల్లింపులు ఈజీ..

## యూపీఐలో ఆ ఫీచర్ గురించి తెలుసా?

భారతదేశంలో నగదు చెల్లింపుల్లో యూపీఐ సర్వీసులు డిజిటల్ విప్లవాన్ని తీసుకొచ్చాయి. ముఖ్యంగా దేశంలో చిల్లర సమస్యలకు యూపీఐ చెక్ పెట్టింది. అయితే గత రెండు వారాలుగా యూపీఐ సేవలు మూడుసార్లు అంతరాయాలను ఎదుర్కొన్నాయి. దీని వలన లక్షలాది మంది వినియోగదారులు అసౌకర్యానికి గురయ్యారు. ఈ నేపథ్యంలో యూపీఐ సర్వర్ డౌన్ అయినా యూపీఐ యాప్స్‌లో ఉండే ఒక ఫీచర్‌తో చెల్లింపులు సింపుల్‌గా చేసుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు. ఆ ఫీచర్ గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం.డిజిటల్ చెల్లింపులకు పెరుగుతున్న ప్రజాదరణతో యూపీఐ వినియోగదారుల సంఖ్య నిరంతరం పెరుగుతోంది. అందువల్ల తరచుగా సర్వర్ క్రాష్‌లకు కారణం అవుతుంది. ఎన్‌పీసీఐ తాజా డేటా ప్రకారం ప్రతి నిమిషానికి 400,000 కంటే ఎక్కువ యూపీఐ లావాదేవీలు జరుగుతున్నాయి. ఫలితంగా భారతదేశం అంతటా ప్రతి గంటకు దాదాపు 23 మిలియన్ల లావాదేవీలు జరుగుతాయి. యూపీఐ చెల్లింపులపై ప్రజలు భారీగా ఆధారపడడం వల్ల చాలా మంది తమ చేతుల్లో సొమ్ము ఉంచుకోవడం లేదంటే అతిశయోక్తి కాదు. గత శనివారం యూపీఐ సర్వర్ సమస్యల కారణంగా చాలా మంది వినియోగదారులు ఇబ్బందులు పడ్డారు. షాపింగ్ మాల్స్, రెస్టారెంట్లలో చాలామంది చెల్లింపులు చేయలేకపోయారు. నగదు లేని వారికి యూపీఐ సర్వర్లు పని చేయకపోయినా డిజిటల్ లావాదేవీలను నిర్వహించడానికి ఉన్న మార్గాల గురించి తెలుసుకుందాం. ఎన్‌పీసీఐ కొన్ని సంవత్సరాల క్రితం యూపీఐ లైట్ సర్వీస్‌ను ప్రవేశపెట్టింది. దీని వల్ల వినియోగదారులు ఆన్‌లైన్‌లో లేకుండానే చెల్లింపులు చేసుకునే అవకాశం లభించింది. నెట్‌వర్క్ కవరేజ్ లేదా కనెక్టివిటీ లేని ప్రాంతంలో ఉంటే ఈ ఫీచర్ చాలా ఉపయోగకరంగా ఉంటుంది. యూపీఐ లైట్ డిజిటల్ వాలెట్ లాగా పనిచేస్తుంది. రోజువారీ రీఛార్జ్‌లను రూ.4,000 వరకు అనుమతిస్తుంది. అయితే వ్యక్తిగత లావాదేవీలు రూ.500కి పరిమితం చేశారు. ఈ సర్వీస్ గూగుల్ పే, ఫోన్ పే, పేటీఎం వంటి యూపీఐ యాప్‌ల ద్వారా అందుబాటులో ఉంది. రిసీవర్‌కు సంబంధించిన క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా నెట్‌వర్క్ లేకుండా యూపీఐ చెల్లింపులు చేయవచ్చు. మీ ఇంటర్నెట్ డౌన్ అయినప్పటికీ లేదా సర్వర్ సమస్యలను ఎదుర్కొంటున్నప్పటికీ, చెల్లింపులు సజావుగా సాగుతాయి. ముఖ్యంగా ఈ లావాదేవీల కోసం మీరు మీ యూపీఐ పిన్‌ను నమోదు చేయాల్సిన అవసరం లేదు.మీ ఫోన్‌లోని ఎన్‌ఎఫ్‌సీ(నియర్ ఫీల్డ్ కమ్యూనికేషన్) టెక్నాలజీ ద్వారా ఆఫ్‌లైన్ చెల్లింపులను సులభతరం చేయడానికి మీరు గూగుల్ పేతో సహా వివిధ యాప్‌లకు మీ క్రెడిట్ లేదా డెబిట్ కార్డ్‌ను కూడా జోడించవచ్చు. ఈ ఎంపికను ఉపయోగించడానికి రిసీవర్ ఎన్‌ఎఫ్‌సీకి మద్దతు ఇచ్చే పీఓఎస్ మెషీన్‌ను కలిగి ఉండాలి. ఇది ఇంటర్నెట్ కనెక్షన్ అవసరం లేకుండా సజావుగా డిజిటల్ చెల్లింపులను ఆస్వాదించడానికి మిమ్మల్ని అనుమతిస్తుంది.